● సంక్షిప్తం..

● ఆసిఫాబాద్‌రూరల్‌: మండలంలోని బూర్గుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కాంగ్రెస్‌ నాయకులు శ్రీనివాస్‌, అరుణ్‌, శేఖర్‌, నరేష్‌, మల్లేష్‌, ప్రకాష్‌, అల్పాహారం అందజేశారు.

- జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు వృత్తి మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్‌పై రెండు రోజుల శిక్షణను ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు అసిస్టెంట్‌ డైరెక్టర్‌ గమానియల్‌ గురువారం ప్రారంభించారు.

● జైనూర్‌: మండల కేంద్రంలోని మార్కెట్‌ యార్డులో కలెక్టర్‌ వెంకటేష్‌ దోత్రే ఆదేశాల మేరకు గురువారం జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ సహకారంతో ప్రతిమ ఫౌండేషన్‌ ఆద్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి స్పందన లభించింది.

- ఆదివాసీలు చేపట్టిన జంగో లింగో దీక్షలు గురువారం విరమించారు

● కెరమెరి: గోయగాం జిల్లా పరిషత్‌ పాఠశాలలో గురువారం స్కూల్‌ కాంప్లెక్స్‌లోని వివిధ పాఠశాల విద్యార్థులకు రీడింగ్‌ స్కిల్స్‌పై పోటీలు నిర్వహించారు.

● వాంకిడి: మండలంలోని బెండార, ఇందాని, బంబార కాంప్లెక్స్‌ పరిధిలోని నాలుగు, ఐదు తరగతి చదువుతున్న విద్యార్థులకు రీడింగ్‌ స్కిల్‌పై గురువారం పోటీలు నిర్వహించారు.

- బంబార, గోయగాం, చౌపన్‌గూడలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కళాజాతా బృందం మాత శిశు సంరక్షణ, మలేరియా, కుష్ఠ వ్యాధిపై అవగాహన కల్పించింది.

● లింగాపూర్‌: పూల్‌సింగ్‌తండా, కిమానాయక్‌తండా, లోద్దిగూడలలోని రైతుల భూముల సమస్యలను పరిష్కరిస్తామని ఆర్డీవో లోకేశ్వర్‌ తెలిపారు.

● కాగజ్‌నగర్‌ పట్టణంలోని సర్వేనెంబరు 143లోని అక్రమంగా వెలసిన కట్టడాన్ని మున్సిపల్‌ కమిషనర్‌ అంజయ్య ఆధ్వర్యంలో సిబ్బంది తొలగించారు.

- కాగజ్‌నగర్‌లో గురువారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రహెమాన్‌, సంపత్‌ కుమార్‌ సభ్యత్వ నమోదు చేపట్టారు.

● పెంచికలపేట: మండలంలో టీయూ డబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రహెమాన్‌, సంపత్‌ కుమార్‌ సభ్యత్వ నమోదు చేపట్టారు.

● దహెగాం: కేజీబీవీ విద్యార్థులకు హెచ్‌ఏ ఓదేలు కుష్ఠ వ్యాధి నివారణకు తీసుకోవల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.

దూరమే..భారం


వాంకిడి జిన్నింగ్‌ మిల్లులో మంటలు ఆర్పుతున్న ఫైర్‌ సిబ్బంది (ఫైల్‌)

ఏటా వేసవిలో అగ్నిప్రమాదాలు పెరుగుతున్నాయి. జిల్లా కేంద్రంతో పాటు కాగజ్‌నగర్‌ పట్టణానికి దూరంగా ఉండే మారుమూల మండలాల్లో ప్రజల ఆస్తులు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. అత్యవసర సేవ అయిన అగ్నిమాపక కేంద్రాలను గ్రామాలకు చేరవ చేయడంలో ప్రభుత్వం, అధికారులు విఫలమవుతున్నారు.

- జిల్లాలో రెండు అగ్నిమాపక కేంద్రాలు
- దూరంతో ప్రమాదాల నివారణలో జాప్యం
- మారుమూల మండలాల్లో ఏటా రూ. లక్షల ఆస్తి నష్టం
- అదనంగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్‌

బెజ్జూరు, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): ఏటా వేసవిలో అగ్నిప్రమాదాలు పెరుగుతున్నాయి. చిన్నపాటి నిప్పు రవ్వ పడ్డా క్షణకాలంలో మంటలు పెద్ద ఎత్తున వ్యాపిస్తాయి. వాటిని అదుపు చేయడానికి అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉండాలి. కానీ జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం మూడు ఉన్నాయి. కనీసం రెండు మండలాలకు ఒక్కటైనా ఫైర్‌ స్టేషన్‌లు ఉండాలి. కాగా కేవలం కాగజ్‌నగర్‌, ఆసిఫాబాద్‌ పట్టణాల్లో మూడు ఫైరింజన్లు అందుబాటులో ఉన్నాయి. జిల్లాలోని 15 మండలాలకు ఇక్కడి నుంచే సేవలు అందిస్తున్నారు. వీటిలో మూడు ఫైర్‌ ఇంజన్లు ఉన్నాయి. జిల్లా విస్తీర్ణం అధికంగా ఉండడంతో దూరభారం పెరిగి ప్రమాద స్థలానికి సరైన సమయంలో చేరుకోవడానికి వీలు పడడం లేదు. దీంతో జరగాల్సిన నష్టం జరిగాకగానీ అగ్నిమాపక సిబ్బంది రారు అనే విమర్శలు ఎదుర్కొవాల్సి వస్తోంది.

వందకుపైగా..

అగ్నిమాపక శాఖ లెక్కల ప్రకారం గత ఏడాది కాలంలో జిల్లాలో 100కుపైగా ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ ప్రమాదాల్లో 60లక్షలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లింది. సుమారు మూడు కోట్ల మేర అగ్ని ప్రమా దాల్లో ఆస్తులను కాపాడారు. ప్రమాదాలు జరిగిన చోట సిబ్బంది తక్షణమే అందుబాటులో ఉన్న చోట మంటలు ఆర్పి ఆస్తినష్టం వాటిల్లకుండా అదుపులోకి తెచ్చిన సంఘటనలు కూడా ఉన్నాయి.

ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో ఇళ్ల ఆవరణలో గడ్డివాములు ఏర్పాటు చేయడం, ఇంకా పల్లెల్లో వంటచెరుకుతో వంట చేయడం, ఆ తర్వాత అగ్గిని చల్లార్చకపోవడంతోనే అగ్నిప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి. ఇంటిలో చిన్న పిల్లలను ఉంచి తల్లిదండ్రులు పనులకు వెళ్లడం వల్ల వడగాల్పులకు మంటలు చెలరేగి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రజలు సైతం అగ్నిప్రమాదాలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

ప్రమాద స్థలానికి..

మారుమూల గ్రామాల్లో అగ్ని ప్రమాదాలు జరిగిన ప్పుడల్లా అగ్నిమాపక యంత్రం ప్రమాద స్థలానికి చేరుకునేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. ముఖ్యంగా బెజ్జూరు, పెంచికలపేట మండలాల్లోని మారు మూల ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగితే కాగజ్‌నగర్‌ నుంచి అగ్నిమాపక యంత్రం రావాల్సి ఉంటుంది. అదే సమయంలో అందుబాటులో లేనట్లయితే ఇక చెప్పనక్కర్లేదు. కాగజ్‌నగర్‌ నుంచి ఎటు వెళ్లాలన్నా సుమారు 70కి.మీటర్ల ప్రయాణం చేయాల్సి ఉంటుంది. వాహనం అక్కడికి చేరుకునే సరికి ఆస్తినష్టం పూర్తిగా జరిగిపో తోంది. గతంలో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడల్లా పాలకులు ఈ ప్రాంతంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని చెబుతున్నారే తప్ప ఆచరణకు నోచుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా పెంచికలపేట మండలంలోని మురలిగూడ, జిల్లెడ, నందిగాం వంటి అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జరిగితే రోడ్ల వసతి లేక ఫైర్‌ ఇంజన్‌ ఆయా గ్రామాలకు వెళ్లలేని పరిస్థితులు ఉన్నాయి. దీంతో ప్రమాదాల్లో ఆస్తులు కాలిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

సురేష్‌కుమార్‌ జిల్లా ఫైర్‌ అధికారి, ఆసిఫాబాద్‌



వేసవిలో అగ్నిప్రమాదాలు చోటు చేసుకోకుండా ప్రజలు అప్రమత్తండా ఉండాలి. ఎక్కడా ఏ చిన్న ప్రమాదం జరిగినా వెంటనే 101,8712699190 నంబర్‌కు ఫోన్‌ చేయాలి. దీంతో సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద తీవ్రతను తగ్గించే అవకాశం ఉంటుంది. ప్రజలు అగ్నిమాపక శాఖ సూచనలు పాటించాలి. ముఖ్యంగా ఇంటి పరిసరాల్లో గడ్డి వాములు, చెత్త నిల్వ లేకుండా చూడాలి. వేసవిలో ఎక్కువగా విద్యుత్‌ ప్రమాదాలు కూడా సంభవిస్తాయి. ప్రజలు ప్రమాదాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలి.

ప్రభుత్వ లెక్కల ప్రకారం..

ప్రభుత్వ లెక్కల ప్రకారం కుమరం భీం ఆసిఫాబాద్‌ జిల్లాలో 5.20 లక్షల మంది ప్రజలు ఉన్నారు. అగ్నిమాపక శాఖ ప్రకారం 50 వేల జనాభాకు ఒక్క ఫైర్‌ స్టేషన్‌ ఏర్పాటు చేయాలి. ఈ లెక్కన జిల్లా వ్యాప్తంగా సుమారు 10 స్టేషన్లు ఉండాల్సి ఉండగా రెండు ఫైర్‌ స్టేషన్లు మాత్రమే ఉన్నాయి. దీంతో దూరాభారం, సమయపాలన సరిపోక ప్రమాద స్థలానికి చేరే లోపు జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. ప్రమాద సంఘటన సమాచారంతో అప్రమత్తమై బయలు దేరినప్పటికీ సరైన సమయంలో ఘటనా స్థలానికి చేరుకోలేక పోవడంతో ప్రమాద తీవ్రతను తగ్గించలేక పోతున్నా రు. జిల్లాలో ఎక్కువ అటవీ ప్రాంతం ఉండడం, సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడం, కెరమెరి, జైనూర్‌, బెజ్జూరు, దహెగాం లాంటి ప్రాంతాలకు చేరుకోవడానికి సుమారు మూడు గంటలకు పైగా సమయం పడుతుంది. దీంతో జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. జిల్లాలో ఏడు నుంచి ఎనిమిది జిన్నింగ్‌ మిల్లులు ఉన్నాయి. ఎండకాలంలో పత్తి జిన్నింగ్‌లలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.



కనకరాజు ఆశయాల సాధనకు కృషి


మాట్లాడుతున్న మంత్రి సీతక్క

జైనూర్‌, జనవరి30(ఆంధ్రజ్యోతి): గుస్సాడీ కళాకారులు పద్మశ్రీ కనకరాజు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి సీతక్క అన్నారు. మండలంలోని మార్లవాయిలో పద్మశ్రీ కనకరాజు కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్‌ జిల్లాలో గుస్సాడీ నృత్యం, ఆదివాసి సంప్రాదాయాన్ని రానున్న తరాలకు అందించేందుకు గుస్సాడీ రాజు ఏనలేని కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఖానాపూర్‌ ఎమ్మెల్యే వెడ్మ భొజ్జు, మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ కుడిమెత విశ్వనాథ్‌, కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్‌ ముకీద్‌, ఉపాధ్యక్షుడు పెందూర్‌ ప్రకాష్‌, మాజీ ఎంపీటీసీ రాథోడ్‌ రమేశ్‌, మాజీ వైస్‌ ఎంపీపీ షేక్‌ రషీద్‌ తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిని అరికట్టాలి

ఆసిఫాబాద్‌రూరల్‌, జవవరి 30(ఆంధ్రజ్యోతి): కుష్ఠు వ్యాధిని వందశా తం అరికట్టేందుకు సిబ్బంది పూర్తి స్థాయిలో పని చేయాలని డీఎంహెచ్‌వో సీతారాం అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో 15 రోజుల పాటు నిర్వహించే సర్వే ప్రక్రియను ప్రారంభించారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో లెప్రసీ ప్రోగ్రాం అధికారి అజీముత్దీన్‌, వైద్య సిబ్బంది వినోద్‌కుమార్‌, వెంకటేష్‌, శ్యాంలాల్‌, తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌ టౌన్‌, (ఆంధ్రజ్యోతి): కుష్ఠు వ్యాధి నిర్మూలన, వ్యాధి అవగాహనపై లెప్రా ఇండియా సొసైటీ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

తిర్యాణి, జనవరి 30(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదవడంతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని అదనపు కలెక్టర్‌ దీపక్‌ తివారి అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహంలో బుధవారం రాత్రి బస చేశారు. అంతకు ముందు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అక్కడే నిద్రించారు. ఉదయం 4.30 గంటలకు విద్యార్థులతో కలిసి యోగా, వ్యాయామం చేశారు.

వైభవంగా ఎల్లారం పోచమ్మ విగ్రహం ప్రతిష్ఠ

బెజ్జూరు, జనవరి 30(ఆంధ్రజ్యోతి): ఎల్కపల్లి, చిన్నసిద్దాపూర్‌ గ్రామ శివారులోని దట్టమైన అటవీ ప్రాంతంలో కొలువైన ఎల్లారం పోచమ్మ విగ్రహ ప్ర గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భాజాభజంత్రీల మధ్య పురోహితులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొని ప్రత్యేక పూజలు సమర్పించారు. కోనేరు కోనప్ప అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో రామకృష్ణ, మహేష్‌, కనకయ్య, భాస్కర్‌రాజు, సుధాకర్‌గౌడ్‌ పాల్గొన్నారు.

భక్తులకు ఉపయోగకరం

ఆసిఫాబాద్‌ రూరల్‌, జనవరి 30(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని బాలేశ్వరాలయ సమీపంలో ఏర్పాటు చేసిన సరస్వతి, నర్మదా పుష్కర ఘాట్‌ భక్తులకు ఉపయోగకరమని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు దండనాయకుల శ్రీనివాసరావు స్మారకార్థం ఆయన కుమారులు సురేష్‌కుమార్‌ ఏర్పాటు చేసిన పుష్కర ఘాట్‌ను మాజీ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావుతో కలిసి ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు.

గిరి ప్రదక్షిణ ప్రారంభం

రెబ్బెన, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): గంగాపూర్‌ ఆలయంలో గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు ఆత్మారాం మహారాజ్‌ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి పందిర్ల వినోద, మధునయ్య, ఈట శర్మ రాఘవేందర్‌, బొడ్డు శంకర్‌, శ్రీనివాస్‌రావు, సంతోష్‌రావ పాల్గొన్నారు.

అందవెల్లిలో వైద్య శిబిరం

కాగజ్‌నగర్‌, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): అందవెల్లిలో గురువారం ఎస్పీఎం సర్వ ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో జీఎం ఎంఎస్‌గిరి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి


ఎంపీ నగేష్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్‌, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ తరపున బరిలో ఉన్న అభ్యర్థులను గెలిపించాలని ఎంపీ గొడం నగేష్‌ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పార్టీ నాయకులతో కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదిలాబాద్‌, సిర్పూర్‌ ఎమ్మెల్యేలు పాయల్‌ శంకర్‌, పాల్వాయి హరీష్‌బాబులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఫిబ్రవరిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్యలను అధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఇందు కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థు లు అంజిరెడ్డి, కొమురయ్యతో పాటు ఎంపీ నగేష్‌ను స్థానిక నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్‌ కొత్తపల్లి శ్రీనివాస్‌, నాయకులు అరిగెల నాగేశ్వర్‌రావు, కొట్నాక విజయ్‌కుమార్‌, అరిగెల మల్లికార్జున్‌, చర్ల మురళీ, ఖాండ్రే విశాల్‌, జయరాజ్‌, సొల్లు లక్ష్మి, సుంకరి పెంటు తదితరులు పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయాలి


మాట్లాడుతున్న కలెక్టర్‌ వెంకటేష్‌ దోత్రే

ఆసిఫాబాద్‌, జనవరి 30(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆద్వర్యంలో చేపట్టిన పనులను వేగవంతం చేసి ఫిబ్రవరి 10వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్‌ వెంకటేష్‌ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌ సమావేశ మందిరంలో గురువారం అదనపు కలెక్టర్‌ దీపక్‌ తివారితో కలిసి మండల విద్యాధికారులు, కాంప్లెక్స్‌ ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్‌ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ పథకంలో జిల్లాలోని అన్ని యజమాన్యాలు, జిల్లా పరిషత్‌, మండల పరిషత్‌, గిరిజన సంక్షేమ పాఠశాలలు, కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన తాగునీరు, మూత్రశాలలు, బాలికల మూత్రశాలలు, విద్యుదీకరణ, గదులు, ఇతర మరమ్మతుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పూర్తి సదుపాయాల నడుమ నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలో చేపట్టిన నాలుగు కంపోనెంట్‌ పనులు ఫిబ్రవరి 10లోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, డీపీవో భిక్షపతిగౌడ్‌, ఇంజ నీరింగ్‌ ఈఈ ప్రభాకర్‌, మిషన్‌ భగీరథ, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీకి ఘన నివాళి

ఆసిఫాబాద్‌, జనవరి 30(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌ సమావేశ మందిరంలో అధికారులు మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌ దీపక్‌ తివారి, ఆర్డీవో లోకేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

ఆసిఫాబాద్‌రూరల్‌, (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్‌ పట్టణంలో గురువారం వాసవి క్లబ్‌ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి, కిశోర్‌, శ్రీనవాస్‌, వెంకటేశ్వర్లు, వెంకన్న శంకర్‌ పాల్గొన్నారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): మహాత్మగాంధీ చిత్రపటానికి తహసీల్దార్‌ రాంమోహన్‌రావు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాల్గొన్నారు.

బెజ్జూరు/దహెగాం, (ఆంధ్రజ్యోతి): మండలంలో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దహెగాం ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

హామీల అమలులో విఫలం


ఆసిఫాబాద్‌లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్‌రూరల్‌, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంతో పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. 420 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన 420 హామిలు నెరవేర్చలేదని గుర్తు చేసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామిలు వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 420 రోజులైనప్పటికీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం గొప్పగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నామని ఊదరగొడుతూ లబ్ధిదారులను తగ్గించే పని పెట్టుకుందన్నారు. గతంలో తమ ప్రభుత్వంలో ఎటువంటి సాక్షులు చూపకుండా ప్రతి లబ్ధిదారుడిని సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు గుర్తు చేశారు. అలీబీన్‌ అహ్మద్‌, వెంకన్న, రవీందర్‌, శ్రీనివాస్‌, భీమేష్‌, నిసార్‌, జీవన్‌, లక్ష్మణ్‌ తదితరులు పాల్గొన్నారు.51కెజిపి30: రెబ్బెనలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు

కాగజ్‌నగర్‌, (ఆంధ్రజ్యోతి): పట్టణంలో గురువారం బీఆర్‌ఎస్‌ పార్టీ నాయకులు గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిర్పూరు నియోజకవర్గ బీఆర్‌ఎస్‌ పార్టీ కన్వీనర్‌ లెండుగురే శ్యాంరావు, నాయకుడు మస్తాఫీజ్‌ పాల్గొన్నారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బీఆర్‌ఎస్‌ నాయకులు మహాత్మగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, నాయకులు మహేష్‌ గౌడ్‌, అహల్యదేవి, శ్రీనివాస్‌, జరుద్దీన్‌, ఆశో క్‌, శంకరమ్మ, అరుణ, శ్రీధర్‌ తదితరులు పాల్గొన్నారు

తిర్యాణి, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కుమరం భీం చౌరస్తాలో గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చిత్రపటానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌, చంద్రశేఖర్‌, రాజయ్య, రమేష్‌గౌడ్‌, రమేష్‌, మధుకర్‌, చందు, దేవేందర్‌, రవీందర్‌, రవి, భీంపటేల్‌, పాల్గొన్నారు.

జైనూర్‌, (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్‌ అధిష్ఠానం పిలుపు మేరకు మండల కేంద్రంలో గురువారం నిరసన తెలిపారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి నాయకులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఆత్రం శంకర్‌, మండల సహకార చైర్మన్‌ కొడప హన్నుపటేల్‌, మాజీ సర్పంచ్‌లు మడావి భీంరావ్‌, మేస్రాం నాగోరావ్‌, పూసం రాము, కుంర శారావ్‌, కొడప ప్రకాష్‌, సంతోష్‌, మార్కెట్‌ కమిటీ మాజీ డైరెక్టర్‌ గేడాం లక్ష్మణ్‌, మాజీ ఎంపీటీసీ కుంర భగ్వంత్‌రావ్‌ తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌ ప్రభుత్వం ఇచ్చిన హామిలు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్‌ నాయకులు గాంధీ చిత్రపటానికి వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అజయ్‌కుమార్‌, పీఏసీఎస్‌ చైర్మన్‌ జాబిరె పెంటయ్య, మా జీ సర్పంచు బండె తుకారాం, నాయకులు అశోక్‌, కిరిమిల్ల వినోద్‌, రవి, గౌస్‌ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్‌(యు), (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గురువారం బీఆర్‌ఎస్‌ నాయకులు మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్‌ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలనుఅమలు చేయాలని మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్‌ కమిటీ మాజీ చైర్మన్‌ ఆత్రం భగవంత్‌రావు, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు తోడసం ధర్మారావు,మాజీ సర్పంచులు ఆర్క నాగోరావు, ఆత్రం ఓంప్రకాష్‌, వీటీడిఏ చైర్మన్‌ కుమ్రం భీంరావు, నాయకులు కోవ నాందేవ్‌, ఘన్‌శ్యామ్‌, రాంచంద్ర తదితరులు పాల్గొన్నారు

శాంతిభద్రతల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు

● కొమురయ్య, ఎస్సై



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి : శాంతిభద్రతల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్సై : ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ కోసం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. అసాంఘీక కార్యకలాపాలను అడ్డుకునేందుకు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. మరికొన్ని గ్రామల్లో ప్రజల సహకారంతో ఏర్పాటు చేయాల్సి ఉంది.

ఆంధ్రజ్యోతి : పేకాట, గుడుంబా విక్రయాలపై తీసుకుంటున్న చర్యలు ఏంటి?

ఎస్సై : గ్రామాల్లో పేకాట, గుడుంబా, కోడి పందాలు ఎవరు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటున్నాం. కేసులు నమోదు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : వాహనదారులు రోడ్డు నింబంధనలు పాటించేలా తీసుకుంటున్న చర్యలు ఏంటి?

ఎస్సై : గ్రామాల్లో వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించేలా అవగాహన కల్పిస్తున్నాం. తరుచూ వాహనాల తనిఖీ చేపట్టి ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం.

- పెంచికలపేట, (ఆంధ్రజ్యోతి)

అధ్వాన దారులు.. ఎన్నాళ్లీ అవస్థలు

● రాకపోకలకు వాహనదారుల ఇబ్బందులు ● పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

మండలంలోని పలు రహదారులు అధ్వానంగా మారాయి. తారు లేచిపోయింది. ఇసుక ట్రాక్టర్లు నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో రాకపోకలు సాగిస్తుండడంతో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో ద్విచక్ర వాహనదారులు రాకపోకలకు అవస్థలు పడుతు న్నారు.



అధ్వానంగా మారిన పంగిడిమాదర, లింగాపూర్ రోడ్డు

తిర్యాణి, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో తారు రోడ్డు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. మండలంలో 29 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటితో పాటు134 అనుబంధ గ్రామాలు ఉన్నాయి. కాగా కనీస రోడ్డు సౌకర్యం లేని గ్రామాలు 40 శాతానికి పైగా ఉన్నాయి. ఆ ప్రాంతాల్లోని మట్టి రోడ్లపై పరిమితికి మించి ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తుండడంతో దుమ్ము లేచి ప్రజలు అవస్థలు పడుతున్నారు.

అనుమతి లేకుండా..

అక్రమార్కులు అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు ఈ రోడ్ల మీదుగా వెళ్తుండడంలో పూర్తిగా ధ్వంసమవుతున్నాయి. జిల్లాలోని లింగాపూర్, సిర్పూర్(యూ), జైనూరు మండలాల్లో ఇసుక లభ్యత అంతంత మాత్రంగానే ఉంది. దీంతో ఆ ప్రాంతాల్లో చేపడుతున్న నిర్మాణాలకు ఆసిఫాబాద్ మండం చిర్రకుంట గ్రామంలోని వాగు నుంచి నిత్యం ట్రాక్టర్ల ద్వారా పంగిడి మాదర మీదుగా లింగాపూర్ మండ లానికి ఇసుకను తరలిస్తున్నారు. దీంతో పాటు మండలంలో కోటగాం పంచాయతీ పరిధిలోని వాగు నుంచి సైతం అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నారు. అసలే మట్టి రోడ్లు, దీనికి తోడు రోజుకు 20 నుంచి 50 ట్రాక్టర్లు రాకపోకలు సాగిస్తుండడంతో ధ్వంసమవు తున్నాయి. దీంతో పంగిడి మాదర గ్రామం నుంచి దాంపూర్, కోటగాం, లింగాపూర్, సిర్పూర్(యే) గ్రామా లకు వెళ్లే వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఇసుక మయంగా మారిన రోడ్లపై రాకపోకలు సాగి స్తున్న వాహనాలు అదుపు తప్పి కింద పడి గాయాలైన సంఘటనలు సైతం చోటు చేసుకున్నాయి. అత్యవ సర సమయంలో అంబులెన్స్ కూడా వచ్చే పరిస్థితి లేక పోవడంతో ఆదివాసీలకు రోడ్డు కష్టాలు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తారు రోడ్లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు చర్యలు తీసుకోవాలి..



అధికారులు రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట వాగు నుంచి ఇసుకను పంగిడి మాదర మీదుగా లింగాపూర్ మండలానికి తరలించకుండా అధికారులు చర్యలు చేపట్టాలి. రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక ట్రాక్టర్లు నడుస్తుండడంతో రోడ్డు పూర్తిగా ధ్వంసమవుతున్నది. తిర్యాణి నుంచి పంగిడి మాదర మీదుగా లింగాపూర్‌కు కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లని పరిస్థితులు ఉన్నాయి.

- గెడాం సుభాష్, తుడుందెబ్బ జిల్లా నాయకులు

కన్నుల పండువగా నాగోబా జాతర



బాన్‌పేన్ ఆలయం వద్ద పుట్టలను తయారు చేస్తున్న మెస్రం వంశీయుల కొత్త కోడళ్లు

ఇంద్రవెల్లి, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీల ఆరాధ్య దైవం, రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన ఆదిలాబాద్ జిల్లాలోని కేస్లాపూర్ నాగోబా జాతర గురువారం మూడో రోజూ కన్నుల పండువగా కొనసాగింది. జాతరకు రాష్ట్రంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తున్నారు. భక్తులతో నాగోబా ప్రాంగణం పులకించిపోయింది. ఒకేచోట బస చేసిన మెస్రం వంశీయులు ఆత్మీయ పలకరింపులు, కుశల ప్రశ్నలతో ముచ్చట్లతో గడిపారు. గోవాడ వద్ద పూజలు నిర్వహించారు. ముందుగా గోవాడ్ వద్ద బస చేస్తున్న మెస్రం వంశీయులు సంప్రదాయ వాయిద్యాల నడుమ నాగోబా ఆలయం వెనుక ఉన్న పెర్సాపేన్, బాన్‌పేన్‌ల దేవత ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. బేటింగ్ అయిన కొత్త కోడళ్లు కోనేరు నుంచి నీటిని తీసుకొచ్చారు. మెస్రం వంశం అల్లుళ్లు బాన్‌పేన్ దేవత ఆలయం ముందున్న పాత పుట్టలను తొలగించారు. కోనేరు నీటితో కొత్త కోడళ్లు పుట్టలను తయారు చేసి బాన్‌పేన్ దేవత ప్రతిమలను శుద్ధి చేసి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. పక్కనే ఉన్న పెర్సాపేన్ దేవతను గంగాజలంతో శుద్ధి చేసి ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన్ కితకు చెందిన మెస్రం వంశీయులు కిక్రి వాయిస్తూ 22 కితల చెందిన కొత్త కోడళ్లకు నాగోబా చరిత్రను తెలియజేశారు. శనివారం గోవాడ్ ముఖం ద్వారం వద్ద బేతాల్‌పూజ, మండగాజలింగ్ పూజలతో మెస్రం వంశీయులు సంప్రదాయ పూజలు ముగియనున్నాయి. కాగా జాతర ఉత్సవంలో అత్యంత ప్రధానంగా భావించే గిరి దర్బార్ శుక్రవారం నిర్వహించాలని నిర్ణయించారు. దర్బార్‌తో పాటు జాతర ఉత్సవాల నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించారు. విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు వర్తిస్తుందని ఉత్తర్వుల్లో తెలిపారు.



ఆలయానికి వెళుతున్న మెస్రం వంశీయులు

విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): విద్యార్థినులు వ్యక్తిత పరిశుభ్రత పాటించడంతో వ్యాధుల వ్యాప్తి నిరోధిచవచ్చని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి అడెపు భాస్కర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యలో మహిళా సాధికారత కేంద్రం ద్వారా పరిశుభ్రతపై మెట్రో ఫెసిలియేటర్ ఎన్‌జీఓ భాను కల్లకూరి విద్యార్థినులకు మోన్సల్ హైజిన్, రెడ్ ఎక్సెస్ హైజిన్ అంశాలపై అవగాహన కల్పించారు. పరిశుభ్రత కార్యకలాపాల ద్వారా వ్యాధుల వ్యాప్తిని నిరోధించ వచ్చని చెప్పారు. కార్యక్రమంలో సాధికారత కేంద్రం సిబ్బంది శారత, రాణి, సాగర్, రాజేశ్వరి, మమత తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

ఆసిఫాబాద్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రత నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఎంవీఐ మోహన్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా గురువారం డీటీవో కార్యాలయం ఆవరణలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎంవీఐ రాజమల్లు, కానిస్టేబుల్ వాజిద్, రవి పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలం పరిశీలన

సిర్పూర్(యు), జనవరి 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బస్‌స్టాండ్ పరిసరాలో మరుగుదొడ్ల నిర్మాణానికి కలెక్టర్ ఆదేశాలతో గురువారం అధికారులు, నాయకులు స్థలం పరిశీలించారు. మండల కేంద్రంలో మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళాలతోపాటు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నందున చర్యలు తీకుంటున్నామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ హనుమంత్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, నాయకులు ధర్మరావు, ఆర్క నాగోరావు, కుమ్ర భీంరావు, కోవ నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలను విశ్వసించొద్దు



మాట్లాడుతున్న సీఐ రమేశ్

కౌటాల, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): మూఢ నమ్మకాలు, క్షుద్రపూజలను ప్రజలు విశ్వసించకూడదని సీఐ రమేష్ అన్నారు. బెజ్జూరు ఎస్సై ప్రవీణ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడారు. బెజ్జూరు మండలం హేటిగూడ గ్రామంలో పూడ్చిన శవాన్ని క్షుద్రపూజల కోసం తవ్వి తియ్యడంతో నిందితులను పట్టుకుని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. హేటిగూడ గ్రామానికి చెందిన ఏర్నాగి చిన్నన్న అనే వ్యక్తి గత నెల 16న మృతి చెందగా వారి పత్తి చేనులో పూడ్చిపెట్టారు. ఈ 29న మృతుడి కుటుంబ సభ్యులు చేనుకు వెళ్లగా పూడ్చిన చోటి నుంచి దుర్వాసన వస్తుండడంతో ఊర్లో తెలియజేశారు. అంతా వెళ్లి పూడ్చి చోట చూడగా శవం కొన్ని భాగాలు కోసి తీసుకెళ్లినట్లు గుర్తించారు. ఈ విషయమై ఊరిలో రావూజీ అనే వ్యక్తి పై అనుమానంతో అతని ఇంటికి వెళ్లి అడుగగా అతనితో పాటు మరికొంత మంది చిన్నన్న కుటుంబ సభ్యులపై దాడి చేసే ప్రయత్నం చేశారు. ఈ విషయమై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా బెజ్జూరు ఎస్సై ప్రవీణ్ నింది తుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం ఎస్సై ప్రవీణ్ కొత్తపల్లి శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పద వ్యక్తులు కనబడ్డారు. వారిని విచారించగా పూడ్చిన శవాన్ని తీసి భాగాలు క్షుద్రపూజల కోసం తీసుకెళ్లినట్లు తెలిపారు. నిందితులు ఇనగుర్తి రమేష్, కాసరపు పరమేశ్వర్, ఆత్రం శంకర్, గేడెం రావూజీ, గొల్లె రాజు అనే వ్యక్తులు క్షుద్రపూజల కోసం వివిధ గ్రామాల్లో తిరుగుతున్న వారిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు వారు తెలిపారు.



మూసివేసిన రహదారిని పరిశీలించిన ఎమ్మెల్యే

జైపూర్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రామారావుపేట గ్రామం నుంచి ప్రజలు గోదావరి నదికి, పంట పొలాలకు వెళ్లే రహదారిని మూసివేయగా మూసివేసిన రహదారి ప్రదేశాన్ని గురువారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ పరిశీలించారు. వందల సంవత్సరాలుగా ఉన్న రహదారిని మళ్లించి పాత దారి మూసివేయడంపై రైతులు పలుమార్లు ఆందోళనలు నిర్వహించగా ఎమ్మెల్యే స్పందించారు. స్థానిక పరిస్థితులపై అధికారులతో నేరుగా మాట్లాడారు. కార్యక్రమంలో ఐకే ఓసీపీ ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, మేనేజర్ రవికుమార్, రైతులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

మందమర్రి టౌన్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): మందమర్రి ఏరియాలోని కేకే 5 గనిలో డిప్యూటీ మేనేజర్‌గా పని చేస్తున్న శంకర్, హాలర్ ఆపరేటర్ చాంద్‌పాషా, హెడ్ ఓవర్‌మెన్ తిరుపతిలను ఐఎన్టీయూసీ నాయకులు సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఇటీవల డిప్యూటీ మేనేజర్ శంకర్ సీఎండీ చేతుల మీదుగా అవార్డు అందుకోగా తిరుపతి, చాంద్‌పాషాలు జీఎం చేతుల మీదుగా అవార్డులు అందుకున్నా రు. కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంశెట్టి నరేందర్ పిట్ కార్యదర్శి సది, నాయకులు అలుగుల రవి, రాజేందర్, కల్పన పాల్గొన్నారు.

క్రీడలతోనే ఆరోగ్యం

మందమర్రి టౌన్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : క్రీడలతోనే మానసికోల్లాసం శరీర దారుఢ్యం, ఆరోగ్యం లభిస్తుందని మందమర్రి ఏరియా జీఎం దేవేందర్, సీఐ శశిధర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక సింగరేణి పాఠశాల మైదానంలో అంజని పుత్ర రియల్ ఎస్టేట్స్ మంచిర్యాల వారి ఆద్వర్యంలో నిర్వహించిన స్కూల్ లెవల్ క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు ఎంఆర్‌వో సతీష్‌తో కలిసి కరచాలనం అందించి క్రీడాకారులను పరిచ యం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎస్సై రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జీఎం దేవేందర్

మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి

-శ్రీరాంపూర్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని సింగరేణి సీఎండీ ఎన్ బలరాం అన్నారు. స్మృతి దివస్‌లో భాగంగా సింగరేణి భవన్‌లో మహ్మాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో(పర్సనల్, పీ అండ్ పీ) వెంకటేశ్వర్ రెడ్డి, జీఎం(కోఆర్డినేషన్) ఎస్‌డీఎం సుభాని, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్, జీఎం లలిత్ కుమార్, పాల్గొన్నారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): రెబ్బెన గోలేటి జీఎం కార్యాలయంలో గురువారం స్వాతంత్ర సమరయోధుల దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జీఎం శ్రీనివాస్ ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, ఏరియా ఇంజనీర్ రామనాథం, డీజీఎం సెక్యూరిటీ ఎస్.ఉమాకాంత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చొరవ

మందమర్రి టౌన్, జనవరి 30(ఆంధ్రజ్యోతి) : కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని జీఎం దేవేందర్ అన్నారు. గురువారం జీఎం కార్యాలయంలో ఏఐటీయూసీ యూనియన్‌తో స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎస్‌వోటూ జీఎం విజయ ప్రసాద్, బ్రాంచి సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, రవిందర్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, రామకృష్ణాపూర్ బ్రాంచి సెక్రెటరీ అక్బర్ అలీ తదితదరులు పాల్గొన్నారు.

టైగర్ జోన్‌లోకి రాకపోకలు బంద్

● స్థానికులు, ఎమర్జెన్సీ సేవలకు మినహాయింపు

జన్నారం, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): కవ్వాల టైగర్ జోన్‌లోని జన్నారం డివిజన్‌లోని కోర్‌ఏరియా అటవీ ప్రాంతంలోకి రాత్రి 9 గంటలు దాటితే రాకపోకలు పూర్తి స్థాయిలో నిలిపివేస్తున్నట్లు జన్నారం, ఇందన్‌పల్లి ఎఫ్ఆర్‌వోలు సుష్మారావు, శ్రీనివాస్‌లు గురువారం తెలిపారు. కవ్వాల అటవీ ప్రాంతంలోకి కోర్‌ఏరియా ప్రాంతమైన తపాలపూర్, ఇందన్‌పల్లి చెక్‌పోస్టుల వద్ద గతంలో రాత్రి 9 దాటితే భారీ వాహనాలకు అనుమతులు ఉండేవి కావని, కానీ ఇప్పుడు అన్ని వాహనాలకూ అనుమతులు నిరాకరిస్తూ ఉత్తర్వులు వెలువడినట్లు తెలిపారు. స్థానికేతరులకు రాత్రి 9 గంటలు దాటితే తపాలపూర్ చెక్‌పోస్టు, ఇందన్‌పల్లి చెక్‌పోస్టులతో పాటు అటవీ ప్రాంతం మీదుగ అన్ని వాహనాలకు అనుమతి లేదని తెలిపారు. ఉదయం 6 గంటల వరకు వాహనాలను నిలిపివేయడం తప్పనిసరి చేసినట్లు తెలిపారు. స్థానికులు అయితే ఆధార్ కార్డు లేదా గుర్తింపు పత్రాలు చూపి వెళ్లవచ్చని, అత్యవసర సేవలైన ఎమర్జెన్సీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, అంబులెన్స్‌లకు అనుమతి ఇస్తామన్నారు. ప్రతి వాహనానికి స్టేజ్ చార్జీలను వసూలు చేస్తామని స్థానికులకు మినహాయింపు ఉంటుందన్నారు. రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు వాహనాలను పూర్తిస్థాయిలో నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

జిన్నింగ్ మిల్లులో అగ్నిప్రమాదం



కాలిపోయిన పత్తి

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి సమీపంలోని ఆదిలాబాద్ ఎక్స్‌రోడ్డు వద్ద గల వాసుపూజ జిన్నింగ్ మిల్లులో గురువారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. అగ్నిమాపకశాఖ అధికారి కార్తీక్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం. ట్రాక్టర్‌లో షార్ట్ సర్క్యూట్ రావడంతో ఒక్క సారిగా మంటలు చెలరేగి పత్తికి అంటుకుంది. వెంటనే అగ్నిమాపకశాఖకు సమాచారం అందించడంతో అక్కడికి వెళ్లి ఫైర్ ఇంజన్‌లతో మంటలు ఆర్పి వేసినట్లు తెలిపారు. ప్రమాదంలో రూ. 50వేల పత్తి కాలిపో యిందని తెలిపారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది మహేష్, ప్రవీణ్, శివకుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అడవి పందిని చంపిన ముగ్గురిపై కేసు

వేమనపల్లి, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నీల్వాయి గ్రామ శివారులో మక్క చేను చుట్టూ విద్యుత్ వైర్లు అమర్చి అడవి పందిని వేటాడి చంపిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు నీల్వాయి ఎఫ్ఆర్‌వో అప్పలకొండ గురువారం తెలిపారు. నీల్వాయి గ్రామానికి చెందిన నర్వెల్లి మల్లయ్య, మంత్రి రాజన్న, గొర్లపల్లి గ్రామానికి చెందిన నికాడి మల్లేష్‌లు విద్యుత్ వైర్లు అమర్చి అడవి పందిని వేటాడి చంపారని తెలిపారు. పక్కా సమాచారం మేరకు నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అడవి పంది మాం సాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో ప్రమోద్‌కుమార్, బీట్ ఆఫీసర్ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

జాతరలు ఆదివాసీ సంస్కృతిలో అంతర్భాగం

కాసిపేట, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): జాతరలు ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల్లో అంతర్భాగమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. రెండు రోజులుగా మండలంలోని వెంకటాపూర్ పంచాయతీ కుర్రెగఢ్‌లో జరుగుతున్న పహాండీ కూపర్ లింగు జాతరలో గురువారం ఆయన పాల్గొని పూజలు చేశారు.

● పహాండి కూపర్ లింగు జాతర నిర్వహించే కుర్రెగఢ్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. గురువారం కుర్రెగఢ్‌లో జరుగుతున్న పహాండి కూపర్ లింగు జాతరను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆడె జంగు, మడావ వెంకటేష్, కుర్సెంగ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అటవీ శివారులో పెద్దపులి సంచారం



అధికారులు గుర్తించిన అడుగులు

కాసిపేట, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): ధర్మారావుపేట అటవీ సెక్షన్ పరిధిలోని బుగ్గగూడెం అటవీ శివారు ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీ అధికారులు తెలిపారు. గురువారం బుగ్గగూడెం అటవీ బీట్ పరిధిలోని కర్సలఘట్టం ప్రాజెక్టు సమీపంలో పెద్దపులి అడుగులను గుర్తించినట్లు డిప్యూటి ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్ తెలిపారు. కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా చోపిడి అబ్బాపూర్ అటవీ ప్రాంతం నుంచి బుగ్గగూడెం శివారులోకి వచ్చినట్లు ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. పులి సంచరిస్తుం డడంతో రైతులు, కూలీలు, కాపర్లు అడవి వైపు వెళ్లవద్దని సూచించారు. అలాగే పెద్దపులికి ఎలాంటి హానీ తలపెట్టవద్దని, అలా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

మంచిర్యాల క్రైం, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణంలోని కాలేజ్‌రోడ్డుకు చెందిన చిట్యాల తరుణ్(21) అనే మున్సిపాలిటీ కాంట్రాక్ట్ కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఏఎస్ఐ వెంకన్నగౌడ్, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పాతకొమ్ముగూడెంకు చెందిన తరుణ్ మంచిర్యాల మున్సిపాలిటీలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్నాడు. మద్యానికి బానిసై, జీవితంపై విరక్తి చెంది బుధవారం క్రిమిసంహారక మందు తాగాడు. కుటుంబసభ్యులు మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గురువారం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లగా, చికిత్స పొందుతూ అక్కడ మృతిచెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వెంకన్నగౌడ్ తెలిపారు.

నాణ్యమైన విద్యుత్ అందజేస్తాం

కౌటాల, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు 132 కేవీ సబ్ స్టేషన్‌ను అందుబాటులోకి తీసుకు వస్తామని విద్యుత్ శాఖ సీఅండ్ఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. కౌటాల మండల కేంద్రంలో నిర్మిస్తున్న 132 కేవీ సబ్ స్టేషన్‌ను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాలా దూరం నుంచి విద్యుత్ లైన్లు ఉండడంతో ఈ ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుండడం, 132 కేవీ సబ్ స్టేషన్‌కు కావాల్సిన సామర్థ్యం లేక పోయినా ఈ ప్రాంత వినియోగదారులను దృష్టిలో పెట్టుకుని సబ్ స్టేషన్ నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట సీఈ ఆపరేషన్ అశోక్, డీఈ టెక్నికల్ సంపత్‌రెడ్డి ఎస్ఈ వీరేష్, డీఈ నాగరాజు, జీవరత్నం, ఎస్ఈ వెంకటేశ్వర్‌రావు, ఈఈ రవికుమార్, ప్రతాప్, ఏడీఈ లక్ష్మీనారాయణ, రాజేశ్వర్, శ్రీనివాస్, ఏఈలు ప్రేంకుమార్, అంజల్‌కమార్, సంతోష్, శ్రీకాంత్, సాయికిరణ్ ఉన్నారు.

రోడ్డును పరిశీలించిన ఏఎస్పీ

రెబ్బెన, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): గంగాపూర్ జాతర కోసం ఏర్పాటు చేసిన రోడ్డును గురువారం ఏఎస్పీ చిత్తరంజన్ పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లావుడ్య రమేష్, గుడి చైర్మన్ లెండుగురే జయరాం, సీఐ బుద్దస్వామి, ఎస్సై చంద్రశేఖర్, తులసీరాం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతిపై అవగాహన కలిగి ఉండాలి

సిర్పూర్(టి), జనవరి 30 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచే ప్రకృతిపై అవగాహన ఉండాలని జిల్లా అటవీ శాఖాధికారి నీరజ్‌కుమార్ అన్నారు. వెంపల్లి అటవీ ప్రాంతంలో గురువారం విద్యార్థులకు నిర్వహిం చిన వన సందర్శన కార్యక్రమాన్ని ఎఫ్‌డీవో సుశాంత్‌సుఖదేవ్‌తో కలిసి సందర్శించారు. కార్యక్రమంలో రేంజ్‌అధికారి శశిధర్‌బాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పదవులపై ఉత్కంఠ..

(5వ పేజీ తరువాయి)

ఆ పదవిని చేపట్టేందుకు ఆయన సుముఖంగా లేరని తెలుస్తోంది. అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పీసీసీ మెంబర్‌గా ఉన్న రామకృ ష్ణాపూర్‌కు చెందిన సీనియర్ నేత పిన్నింటి రఘు నాథ్‌రెడ్డి కూడా డీసీసీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్న వారిలో ఉన్నారు. ఆయన ఉమ్మడి ఆదిలాబాద్ యూత్ జిల్లా అధ్యక్షుడిగా, ఎన్ ఎస్‌యూఐ అధ్యక్షుడిగా, పీసీసీ కార్యదర్శిగా, లీడర్ డెవలప్‌మెంట్ మిషన్ ఆదిలాబాద్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ కో ఆర్డినేటర్‌గా పని చేసిన అనుభవం రఘునాథ్‌రెడ్డికి ఉంది. డీసీసీ పదవి భర్తీ పీసీసీ చేతిలో ఉండగా, ఆది ఎవరిని వరిస్తోందన్న చర్చ సాగుతోంది.

● మంత్రి పదవిపై ఎమ్మెల్యేల ఆశలు...

రాష్ట్రంలో నామినేటెడ్, డీసీసీ అధ్యక్షుల పోస్టుల తోపాటు మంత్రి వర్గాన్ని కూడా విస్తరించే యోచనలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉంది. మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్న ఎమ్మెల్యేలు, ఆ కారణంగానే డీసీసీ పదవిపై అనాసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. మంత్రి పదవి రేసులో మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి నియోజక వర్గాల ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, గడ్డం వికానంద, గడ్డం వినోద్‌లు ఉన్నారు. వారంతా మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేకానంద కుమారుడు వంశీకృష్ణ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నందున మంత్రి పదవి ఆ కుటుంబానికి వెళ్తుందా అన్న సందేహాలున్నాయి. గడ్డం సోదరులు అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందే కాంగ్రెస్‌లో చేరారు. గడ్డం సోదరులకు ఢిల్లీ స్థాయిలో కాంగ్రెస్ పెద్దలతో సత్సంబంధాలు ఉన్నందున వారిలో ఒకరికి మంత్రి పదవి ఖాయమన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

బెల్లంపల్లి, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ గురువారం హైద్రాబాద్‌లో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని, వ్యవసాయ, సహకార చేనే శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిశారు. ఎమ్మెల్యే బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రాజెక్టులకు కావాల్సిన నిధులను మంజూరు చేయాలని మంత్రిని కోరారు. నిధులు మంజూరుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. టీపీసీసీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.

గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

చెన్నూరు, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న టీజీఎస్‌పీ హెడ్ కానిస్టేబుల్ లచ్చన్న (50) గుండెపోటుతో గురువారం మృతిచెందాడు. తోటి సిబ్బంది కథనం ప్రకారం ఉదయం విధులు నిర్వహిస్తున్న లచ్చన్న విధులు ముగించుకుని క్వార్టర్‌కు వెళ్లాడు. మధ్యాహ్న సమయంలో లచ్చన్న క్వార్టర్‌లో కింద పడి ఉండడాన్ని గమనించిన పోలీసులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే లచ్చన్న మృతిచెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. లచ్చన్న స్వగ్రామం దండేపల్లి మండలం పాత మామిడిపల్లి గ్రామం.



ముహూర్తాలకు వేళాయె..

- ప్రారంభమైన మాఘమాసం
- నేటి నుంచి శుభ గడియలు
- ఖరారవుతున్న వివాహ తేదీలు
- ఫంక్షన్‌హాల్స్, వస్త్ర దుకాణాలు, బంగారు ఆభరణాలకు పెరగనున్న డిమాండ్

దండేపల్లి/భీమిని/వాంకిడి, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): మాఘమాసం ఎప్పుడవస్తుందోనని పెళ్లి చేసుకునే వారే కాకుండా వ్యాపారస్థులు ఎదురు చూస్తుంటారు. శుభకార్యాలకు అనువైన మాఘమాసం జనవరి 30 గురువారం నుంచి ప్రారంభం కావ డంతో అన్ని ప్రాంతాల్లో బాజాభంత్రీలు మారు మోగ నున్నాయి. మాఘ మాసం ఫిబ్రవరి 27వరకు కొన సాగనుంది. ఆ తర్వాత మార్చి29 వరకు ఫాల్గుణ మాసం కొనసాగనుంది. మాఘ, ఫాల్గుణ మాసాల్లో అంటే జనవరి 31 నుంచి మార్చి 16వతేదీ వరకు వివాహాది శుభ ముహూర్తాలున్నాయి. ఆ తర్వాత మార్చి 18 నుంచి 28 వరకు శుక్రమూఢం కారణంగా ముహూర్తాలు లేవు. ఈ మాసంలో వివాహాది శుభకార్యాలు జరుపు కునేందుకు అంతా ప్రాధాన్యం ఇస్తుంటా రు. గత డిసెంబరు 27 నుంచి మంచి ముహూర్తాలు లేకపోవడంతో వివాహాది శుభకార్యాలకు బ్రేక్ పడింది.

మోగనున్న పెళ్లి బాజాలు..

ఈనెల 31వ తేదీ నుంచి శుభ ఘడియతు ప్రారం భమై జూన్ ఆరంభం వరకు కొనసాగనున్నాయి. ఈ సమయంలో పెళ్లితో పాటు ఇతర శుభ ముహూర్తాలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. మధ్యలో మార్చి 13 నుంచి ఏప్రిల్ 13 వరకు మాత్రం ఎలాంటి శుభ ము హూర్తాలు లేవని పండితులు చెబుతున్నారు.

● శుభ ముహూర్తాలు ఇవే..

● జనవరి 31, ఫిబ్రవరిలో 2, 3, 7, 13, 14, 15, 18, 19, 20, 21, 23, 25 మార్చిలో 1, 2, 6, 7, 12 ఏప్రిల్‌లో 14, 16, 18, 19, 20, 21, 25, 29, 30 వరకు మంచి రోజులే. మేలో 1, 5, 6, 8, 15, 17, 18 జూన్‌లో 1, 2, 4, 7 తేదీల్లో కూడా శుభముహూర్తాలు ఉన్నాయి. పెళ్లిళ్లతో పాటు గృహ ప్రవేశాలు, ఇంటి నిర్మాణాలకు భూమి పూజలు, ఇతర శుభకార్యాలు చేసుకోవచ్చని పండితులు చెబుతున్నారు.

● షాపింగ్ మాల్స్‌లో పెరగనున్న సందడి..

పెళ్లంటే ప్రత్యేకంగా కనిపించాలని వధూవరులతో పాటు కుటుంబీకులు, అతిథులు ఆసక్తి చూపుతుంటారు. షాపింగ్ మాల్స్, దుకాణాల్లో తమకు నచ్చిన దుస్తులు కొనుగోలు చేస్తుంటారు. పెళ్లిళ్ల, శుభకార్యాలకు సమయం రావడంతో వస్త్ర దుకాణాల్లో సందడి మొదలైంది.

● ముస్తాబవుతున్న ఫంక్షన్ హాళ్లు..

పెళ్లిళ్ల సీజన్ మొదలుతో ఫంక్షన్ హాళ్ల ముస్తాబవుతున్నాయి. మంచిర్యాల జిల్లాలో వందలాది ఫంక్ష న్ హాళ్ల ఉన్నాయి. ఆయా ఫంక్షన్‌లో వసతుల ఆధారంగా ఒక్క రోజు అద్దె లక్ష నుంచి పైబడి ఉండటం తో వారికి అనుకూలంగా ఉండే ఫంక్షన్ హాళ్లను ఇప్ప టికే బుకింగ్ కూడా చేసుకుంటున్నారు.

● ఎన్నో కుటుంబాలకు ఉపాధి..

మాఘమాసంలో ఎక్కువగా పెళ్లిల్లు ఉండటంతో ఎన్నో కుటుంబాలకు ఉపాధి దొరుకుతుంది. సీజనల్ డిమాండ్‌కు అనుగుణంగా వ్యాపారాలు చేసుకుని, నాలుగు పైసలు వెనుకేసుకునే వృత్తిదారులకు ఇది అనువైన సమయం. కల్యాణ మండపాలు నిర్వాహకులు, పురోహితులు, వస్త్రబంగారం వ్యాపారులు, పూజ, ఆలంకరణ సామాగ్రి, విక్రేతలు వంట మనుషులు, ప్రింటింగ్ ప్రెస్, లైటింగ్, డెకరేషన్, టెంట్‌హౌస్‌లు. ఫొటో, వీడియోగ్రాఫర్లకు మంచి ఉపాధి దొరికే సమయం ఇది.

● పెళ్లిల్లకు మాఘమాసం ప్రత్యేకం..



మాఘమాసం వివాహాలకు ప్రత్యేకం. ఈమాసంలో వివాహాలు జరుపుకు నేందుకు అనువైన సమయం. జనవరి 31 నుంచి మంచి శుభ ముహూర్తాలు బాగా ఉన్నాయి. మాఘమాసంలో పెళ్లిళ్లకు అధిక ప్రాధాన్య త ఇస్తుంటారు. శుభ ముహూర్తాలకు సమయం రావడంతో ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న వారు పెళ్లిల్లు నిశ్చయించుకుంటున్నారు. జూన్ ఆరంభం వరకు పెళ్లిల్లు, ఇతర శుభ మహూర్తాలు ఉన్నాయి.

- దుద్దిళ్ల నారాయణశర్మ గూడెం ఆలయ వేదపండితులు

చిన్నారి 'ధృవన్' సేఫ్..?

మమత మిస్టరీ కేసులో పోలీసుల పురోగతి..?

కరీంనగర్ క్రైం, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): నాలుగు రోజుల క్రితం అనుమానాస్పదంగా మృతి చెందిన మమత కొడుకు ధృవన్ సేఫ్‌గా ఉన్నట్లు సమాచారం. వారం రోజుల కిందట మంచిర్యాలలో అదృశ్యమైన మమత గంగాధర మండలం కురిక్యాల వరదకాలువ సమీపంలో శవంగా మారింది. ఆమె కొడుకు ధృవన్(4) ఆచూకీ తెలియకపోవటంతో గంగాధర, చొప్పదండి పోలీసులు తీవ్రంగా గాలించారు. దీనికి సంబంధించిన కొంత సమాచారం పోలీసులు సేకరించినట్లు తెలుస్తోంది. చిన్నారి ధృవన్ సేఫ్‌గా ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. నిందితులను మాత్రం ఇంకా పోలీసులు అదుపులోకి తీసుకోలేదని తెలిసింది. నిందితుల ఉపయోగించిన కారు యజమానిని గుర్తించినప్పటికీ ఆ కారును కొందరికి కిరాయికి ఇచ్చినట్లుగా యజమాని చెబుతున్నట్లు సమాచారం. నిందితులను పట్టుకునేందుకు పోలీసు టీంలు హైదరాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు వెళ్లి కొంత సమాచారాన్ని సేకరించినట్లుగా తెలిసింది. మమత హత్య కేసు నిందితులను శుక్రవారం వరకు అరెస్టు చేసే అవకాశముంది.

ఎంపీటీసీ స్థానాల ప్రదర్శన

భీమిని, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో ఎంపీడీవో గంగమోహన్ మండలంలోని కొత్త ఎంపీటీసీ స్థానాలను ప్రదర్శించారు. మండలంలో గతంలో భీమిని, వీగాం, పెద్దపేట, చిన్నగుడిపేట ఎంపీటీసీ స్థానాలు, ఓటరు లిస్టు ప్రదర్శించారు. గతంలో భీమిని మండలంలో నాలుగు ఉండగా జనాభా లెక్కల ప్రకారం కొత్త ఎంపీటీసీగా కేస్లాపూర్‌ను ఎంపిక చేశారు. జనవరి 1, 2 తేదీల్లో అభ్యంతరాలు స్వీకరిస్తామన్నారు. ఫిబ్రవరి 3న పూర్తి స్థాయి జాబితా తయారు చేస్తామన్నారు. ఏపీవో సంగర్సు భాస్కర్‌రావు, ఈసీ రాం జేంద్రప్రసాద్, కార్యదర్శి అజయ్ ఉన్నారు.

వరి నాట్ల సందర్శన

జన్నారం, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ధర్మారం గ్రామంలో జాతీయ ఆహార భద్రత మిషన్ స్కీమ్‌లో వరి రకం జేజీఎల్ 24423 సబ్సిడీలో రైతులకు పంపిణీ చేసిన రైతుల వరి నాట్ల క్షేత్రాలను మండల వ్యవసాయాధికారి సంగీత సందర్శించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో త్రి సంధ్య, రైతులు భీమయ్య, మారుతి పాల్గొన్నారు.

విద్యార్థుల సందర్శన



కవ్వాల టైగర్ జోన్‌లో సందర్శిస్తున్న విద్యార్థులు

జన్నారం, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : కవ్వాల అభయారణ్యంలోని జన్నారం డివిజన్‌లో గురువారం నిజామాబాద్ జిల్లా భీంగల్, ఆర్మూర్‌లోని సరస్వతి విద్యామందిర్ విద్యార్థులు పర్యటించారు. అభివృద్ధి పనులు, వన్యప్రాణులు, పక్షుల గురించి ఎఫ్ఆర్‌వో సుష్మారావు వివరించారు. సఫారీ ద్వారా అటవీ ప్రాంతాన్ని వీక్షించారు. వన్య ప్రాణులు, అటవీ సంరక్షణపై అవగాహన కల్పించారు.

మున్సిపల్ కమిషనర్‌గా రాజలింగు



మందమర్రిటౌన్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : మందమర్రి మున్సిపాలిటీ నూతన కమిషనర్ టి. రాజలిం గు గురువారం బాధ్యతలు స్వీకరించారు. పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ నుంచి మందమర్రి మున్సిపాలిటీకి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న కమిషనర్ వెంకటేశ్వర్లు వనపర్తికి బదిలీ అయ్యారు.

వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : పదవ తరగతి వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కళాశాల, బాలికల వసతి గృహంలో నిర్వహించిన ప్రేరణ, అవగాహన తరగతులకు కలెక్టర్ హాజరై మాట్లాడారు. డీఈవో యాదయ్య, వసతి గృహం అధికారులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

జైపూర్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పేర్కొన్నారు. మండల కేంద్రంలో జరుగుతున్న వీవీ క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం సందర్శించారు. ఇందారం, కాన్కూర్ గ్రామాల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆరు వికెట్ల నష్టానికి 85 పరుగులు చేసి ఇందారం జట్టు విజేతగా నిలిచింది. విజేత జట్టుకు రూ. 30 వేల నగదు, ట్రోఫీ అందించారు. జాతీయ స్థాయి అండర్ 17 క్రికెట్ పోటీలకు ఎంపిక విద్యార్థిని సన్మానించారు. నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఫయాజ్, శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

● బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య.. ● జిల్లా వ్యాప్తంగా గాంధీ వర్ధంతి

బెల్లంపల్లి, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రె స్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని మా జీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తయినా హామీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ గురువారం బెల్లంపల్లి పట్టణంలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ సుభాష్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేష్‌గౌడ్, బీఆర్ఎస్‌వీ పట్టణాధ్యక్షుడు అరుణ్ పాల్గొన్నారు.

● పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మహాత్మాగాంధీ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

లక్షెట్టిపేట: బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతిని నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఐబీలో గల గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420రోజులు గడుస్తున్నా హామీలు అమలు చేయ డం లో విఫలం అయ్యిందని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య, మాజీ వైస్ చైర్మ న్ పోడేటి శ్రీనివాస్‌గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.



బెల్లంపల్లిలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, నాయకులు

దండేపల్లి: మండల బీఆర్ఎస్ పార్టీ నేతలు, నాయకులు గాంధీకి వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ పసర్తి అనిల్ కుమార్, మాజీ ఉప సర్పంచు భూమన్న, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రవీందర్ పాల్గొన్నారు.

గర్మిళ్ల : మంచిర్యాల పట్టణంలోని బాలుర పాఠశాల మైదానంలో వాకర్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు గట్టయ్య, ప్రధాన కార్యదర్శి మార్కండేయ, కోశాధికారి శ్రీధర్ పాల్గొన్నారు.

చెన్నూరు : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ గురువారం బీఆర్ఎస్ నాయకులు చెన్నూరు పట్టణంలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ రాజారమేష్, పాల్గొన్నారు.

జన్నారం : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని పేర్కొంటూ గురువారం బీఆర్ఎస్ నాయకులు జన్నారంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: జాతిపిత గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని శ్రీరాంపూర్ ఓసీపీ పీవో శ్రీనివాస్ అన్నారు. స్మృతి దివస్‌లో భాగంగా ఓసీపీపై గాంధీజీ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓసీపీ మేనేజర్ బ్రహ్మాజీరావు, రక్షణాధికారి సంపత్, పిట్ కార్యదర్శి మోతె లచ్చన్న, జీఎం చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

మందమర్రి టౌన్ : కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేసేలా చూడాలని గురువారం పట్టణంలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. పట్టణ అధ్యక్షుడు జె రవిందర్, నాయకులు మేడిపెల్లి సంతప్, రాజశేఖర్, కొంగల తిరుపతిరెడ్డి, సురేందర్, రాజ్‌కుమార్, మద్ది శంకర్, సూరిబాబు పాల్గొన్నారు.

జైపూర్ : ఎంపీడీవో సత్యనారాయణ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీపతి బాపురావు, సూపరింటెండెంట్ భాగ్యలక్ష్మీ, ఏపీవో బాలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

నెన్నెల, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : నెన్నెల మండలంలో జూనియర్ కళాశాల మంజూరు చేసి నందుకుగానూ మండల కాంగ్రేస్ నాయకులు గురు వారం సీఎం రేవంత్ రెడ్డి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఏన్నో ఏళ్లగా ఎదురు చూస్తున్న మారుమూల మండలానికి జూనియర్ కళాశాల ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. మండల అధ్యక్షుడు గట్టు మల్లేష్, నాయకులు హరీష్ గౌడ్, శ్రీనివాస్, శంకరయ్య, మల్లాగౌడ్, బాణేష్ ఉన్నారు.

తాండూర్ : మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయడాన్ని హర్షిస్తూ గురువారం తాండూర్ ఐబీ చౌరాస్తలో కాంగ్రెస్ నాయకు లు సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాఅభిషేకం చేశారు.

వేమనపల్లి : మండలానికి ప్రభుత్వం జూనియర్ కళాశాల మంజూరు చేయడాన్ని హర్షిస్తూ గురువారం వేమనపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మాజీ జడ్పీటీసీ సంతోష్‌కుమార్, మండల అధ్యక్షుడు సాబీర్ ఆలీ, నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

దండేపల్లి, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరస్థుల పట్ల ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని దండేపల్లి ఏఎస్సై పసర్తి రాజేందర్ యువకులు, గ్రామస్థులకు సూచించారు. దండేపల్లి బస్టాండ్ వద్ద గురువారం స్థానిక ప్రజలు, యువకులకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు, యువత, ఆటోడ్రైవర్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

నెరవేరిన విద్యార్థుల కల

తాండూర్, నెన్నెల, వేమనపల్లి మండలాలకు జూనియర్ కళాశాలల మంజూరు

తప్పిన దూరభారం

బెల్లంపల్లి, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : పదవ తరగతి అనంతరం ఉన్నత చదువుల కోసం దశాబ్దకాలంగా బెల్లంపల్లి నియోజకవర్గంలోని మండలాల ప్రజలు, విద్యార్థులు జూనియర్ కళాశాల కోసం ఎదురు చూస్తున్నారు. పదవ తరగతి అనంతరం ఎంతో మంది విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక మరికొందరు ప్రైవేటు కళాశాలల్లో చదివించే స్తోమత తల్లిదండ్రులకు లేకపోవడంతో పదవ తరగతితోనే చదువులు ఆపేస్తున్నారు. తాండూర్, నెన్నెల, వేమనపల్లి ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలలను మంజూరు చేస్తూ రాష్ట్రప్రభుత్వం జీవో విడుదల చేసింది. దీంతో పదవ తరగతి అనంతరం ఇంటర్ చదివే ఎంతో మంది విద్యార్థులకు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే బాధ తప్పడం, కళాశాలలు మంజూరు కావడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

● మూడు మండలాల విద్యార్థులకు అందుబాటులో..

నియోజకవర్గంలోని తాండూర్, వేమనపల్లి, నెన్నెల మండలాల విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసుకున్న అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని ఇంటర్మీడియట్ చదువుకోవాల్సి వచ్చేది. అలాగే కొందరు తల్లిదండ్రులు మారుమూల గ్రామాల నుంచి 10వ తరగతి ఉత్తీర్ణులైన బాలికలను దూరాభారం అవుతుందని ఇతర ప్రాంతాలకు పంపక చదువునే మధ్యలోనే ఆపేశారు. ప్రస్తుతం మూడు మండలాల్లో జూనియర్ కళాశాలలు ఏర్పాటు కావడంతో విద్యార్థులకు ఎంతో సౌకర్యవంతంగా మారనుంది.




● వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు

మూడు మండలాలకు మంజూరైన జూనియర్ కళాశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. కళాశాలల ఏర్పాటు కోసం ఆయా మండలాల్లో స్థలాలను, అనుకూలంగా ఉన్న భవనాలతో పాటు అవసరమైన సముదాయా లను అధికారులు పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మరో మూడు నెలల్లో విద్యా సంవ త్సరం ముగుస్తుండడంతో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు స్థానికంగా ఇంటర్ విద్య అందుబాటులోకి రానుంది.

విద్యాభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే గడ్డం వినోద్



ఎన్నికల ప్రచారంలో మండలాల్లో జూనియర్ కళాశాలలు లేవని విద్యార్థుల తల్లిదండ్రులు, నాయకులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఇంటర్మీడియట్ చదువుల కోసం గ్రామాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఎన్నికల ముందు కళాశాలలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చాను. గెలిచిన తర్వాత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జూనియర్ కళాశాలలు మంజూరుకు కృషి చేశాను.

మెనూ పాటించకుంటే కఠిన చర్యలు

రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి

కాసిపేట, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : గిరిజన ఆశ్రమ హాస్టల్స్‌లో విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించాలని లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ ఫైనాన్స్ డెలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. గురువారం మండలంలోని రేగులగూడెం, మల్కేపల్లి బాలుర గిరిజన ఆశ్రమపాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతులు కల్పించి నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తేవాలన్నారు. గిరిజన సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జన్నారం: జన్నారం గ్రామానికి చెందిన ఫక్రొద్దీన్ కూతురు వివాహం ఈ నెల 31న జరగనుండగా ఫక్రొద్దీన్ పదోతరగతి మిత్రులు గురువారం రూ. 34 వేల ఆర్థిక సహాయం అందించారు. మిత్రులకు ఫక్రొద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. గాజుల లింగన్నగౌడ్, అల్లం నరేష్, కొండాపురం శ్రీనివాస్, రహీముల్లా, అజహర్ పాల్గొన్నారు.

లక్షెట్టిపేట: బీసీ సంఘం ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహించనున్న హలో బీసీ చలో వరంగల్ పోస్టర్లను పట్టణంలోని విశ్రాంతి భవనంలో సంఘ సభ్యులు గురువారం విడుదల చేసారు. బీసీ హక్కుల సాధన కోసం వచ్చే నెల 2న వరంగల్ జిల్లా కేంద్రంలో యుద్ధభేరి కార్యక్రమం నిర్వహించామన్నారు. బీసీ సంఘం నాయకులు వడ్డేపల్లి మనోహర్, రాజన్న యాదవ్ పాల్గొన్నారు.

గర్మిళ్ల : విద్యుత్ సమస్య పరిష్కారానికి 1912 టోల్‌ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలని మంచిర్యాల సర్కిల్ సూపరిండెంటెంట్ ఇంజనీర్ గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

గర్మిళ్ల : జాతీయ స్థాయి యోగా చాంపియన్‌షిప్ పోటీల్లో రెండవ స్థానం సాధించిన వేముల వీరస్వామిని గురువారం రాముని చెరువు ఆధ్వర్యంలో మంచిర్యాలలోని రాముని చెరువు కట్టపై ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఆర్డీవో శ్రీనివాసరావు హాజరై వీరస్వామిని సన్మానించారు. రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు గజెల్లి వెంకటయ్య, జ్ఞాని, రామ్‌రెడ్డి, పాల్గొన్నారు.

● ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న జిల్లా కో ఆపరేటివ్ ఆఫీసర్ సంజీవరెడ్డిని గురువారం జిల్లా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి లయన్ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి పరివార్ సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. మెమోంటోను అందజేశారు. నాయకులు సత్యపాల్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

బెల్లంపల్లి : ఫిబ్రవరి 15 నుంచి 18వ తేదీ దరకు హైద్రాబాద్‌లోని మన్సూరాబాద్‌లోని మల్లికార్జునగర్ కమ్యూనిటీ హాలులో 52వ రాష్ట్ర సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ క్యారమ్ టోర్నమెంట్ జరుగుతుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్యారం అసోసియేషన్ కార్యదర్శి బాలరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ టి. రాజన్నలు ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9440010404లో సంప్రదించాలన్నారు.

మందమర్రిరూరల్ : గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించాలని విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని సారంగపల్లి గ్రామంలో జరుగుతున్న స్వర్గీయ వెంకటస్వామి స్మారక క్రికెట్ పోటీలను ఆయన పరిశీలించారు.

చెన్నూరు : ఫిబ్రవరి 3న చెన్నూరులో తలపెట్టిన మినీ వెయ్యి డప్పులు వందగొంతుకల కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు, దీన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జీ బుర్రి సతీష్ అన్నారు. గురువారం చెన్నూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైద్రాబాద్‌లో ఫిబ్రవరి 7న తలపెట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి మద్దతుగా ఈ మిని కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

● మండలంలోని పొక్కూరు గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో గురువారం పదవ తరగతి విద్యార్థులకు అమ్మానీకు వందనం అనే 50 రోజుల ప్రత్యేక ప్రణాళికను రూపొందించినట్లు హెచ్ఎం దత్తకుమార్ తెలిపారు. విద్యార్థులతో ప్రతిజ్ఞచేయించారు. కార్యక్రమంలో భాగంగా ఫోన్ ఇన్ ద్వారా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడం, అలాగే ప్రతి వారానికి స్లిప్ టెస్టులు రాయడం వంటివి ఉంటాయని తెలిపారు.

తాండూర్ : బ్యాంకు ఖాతా వల్ల అనేక ఉపయోగాలు ఉంటాయని తెలంగాణ గ్రామీణ బ్యాంకు అధికారులు అన్నారు. గురువారం రోడ్ షోలో భాగంగా తాండూర్‌లో అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ఫీల్డ్ ఆఫీసర్ ఉదయ్‌కుమార్, మౌనిక, అకౌంటెంట్ సూర్యకళ, క్యాషియర్ ప్రవీణ, కోటేశ్వర్‌రావు, వీనీషా, సిబ్బంది ఆదిత్య ఉన్నారు.

కోటపల్లి: మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామ శివారులో బంజరు కుంటను అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించాడని ఈ గ్రామానికి చెందిన ఆదివాసీలు గురువారం తహసీల్దార్ మహేంద్రనాథ్‌కు ఫిర్యాదు చేశారు.



కాంగ్రెస్ పదవులపై ఉత్కంఠ..



- నామినేటెడ్‌తోపాటు డీసీసీ పదవుల కసరత్తు
- జిల్లా స్థాయిలోనూ పదవుల భర్తీకి సన్నాహాలు
- రాష్ట్ర కమిటీలో చోటు కోసం నేతలు ప్రయత్నాలు
- డీసీసీ అధ్యక్షుడిగా ఎమ్మెల్యేలకే అవకాశాలు..!
- కీలక పదవుల్లో నియామకాలపై టీపీసీసీ దృష్టి

మంచిర్యాల, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): నామినేటెడ్‌తో పాటు డీసీసీ పదవుల భర్తీకి కాంగ్రెస్ పార్టీ భారీ కసరత్తు చేస్తోంది. పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత రాష్ట్రంలో పదవుల నియామకం చేపట్టనుండటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సమయంలో పదవులు ఆశించి భంగపడ్డ నేతలు, జిల్లా స్థాయిలో పార్టీ కోసం ఏళ్లతరబడి కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని, త్వరలో నామినేటెడ్‌తో పాటు పార్టీ పదవుల కేటాయింపు ఉంటుందని అధిష్ఠానం ప్రకటించింది. దీంతో ఆ పార్టీ క్యాడర్‌లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. దీంతో పదవులు ఆశిస్తున్న నాయకులు ఎమ్మెల్యేల ద్వారా పార్టీ అధిష్ఠానానికి విజ్ఞప్తులు చేస్తున్నారు. ఇదిలా ఉండగా డీసీసీ పదవిని జిల్లాలోని శాసనసభ్యులకే ఇవ్వాలని పార్టీ సూత్రప్రాయంగా నిర్ణయించిన నేపథ్యంలో అది తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. త్వరలో పదవులు భర్తీ చేసేందుకు అధిష్ఠానంగా ప్రయత్నిస్తుండగా ఎవరెవరికి ఏయే పదవులు లభిస్తాయన్నది ఉత్కంఠగా మారింది.

డీసీసీ పదవి వరించేదెవరినో...?

కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవిని ఎమ్మెల్యేలకి ఇవ్వాలని అధిష్ఠానం సూత్రపాయంగా నిర్ణయించి నట్టుగా ప్రచారం జరుగుతోంది. అయితే డీసీసీ పదవిని చేపట్టేందుకు ఎమ్మెల్యేలు ఆసక్తిగా లేరని తెలుస్తోంది. ఒకవేళ ఎమ్మెల్యేలు ఆసక్తి చూపని పక్షంలో సీనియర్ నేతలు, క్రియాశీలకంగా ఉన్న నేతల పేర్లను అధిష్ఠానం పరిశీలిస్తుందనే ప్రచారం జరుగుతోంది. దీంతో జిల్లా అధ్యక్ష పదవి హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు సతీమణి కొక్కిరాల సురేఖ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రెండు పర్యాయాలుగా ఆమె పదవిలో ఉండగా, జిల్లా క్యాడర్‌ను ఏకతాటిపై ఉంచారన్న పేరు సురేఖకు ఉంది. అయితే ప్రభుత్వం నిర్ణయం మేరకు మార్పులు జరిగే అవకాశాలు ఉంటాయన్న ప్రచారం జరుగుతోంది. ఒకవేళ డీసీసీ అధ్యక్షులుగా కొత్తవారిని నియమిస్తే ఎవరికి ఆ పదవి వరిస్తుందోనన్న చర్చ జోరుగా సాగుతోంది. మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో సీనియర్ నాయకులు ఉండగా, వారంతా ప్రస్తుతం ఆయా నియోజక వర్గాల ఎమ్మెల్యేల కనుసన్నల్లోనే నడుస్తున్నారు.

దీంతో డీసీసీ పదవిని అలంకరించే స్థాయి గల వ్యక్తుల వివరాలను అధిష్ఠానం తెప్పించుకునే ప్రయత్నంలో ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం పదవిలో ఉన్న కొక్కిరాల సురేఖనే మరో మారు కొనసాగించవచ్చుననే ప్రచారం కూడా ఉంది. మరోవైపు డీసీసీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్న వారిలో చెన్నూరు నియోజక వర్గానికి చెందిన సీనియర్ నేత పురాణం సతీష్‌కుమార్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయన బీఆర్ఎస్ పార్టీలో ఉండగా 12 ఏళ్ల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు. అలాగే టీడీపీ హయాంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షుడిగా ఆరేళ్ల పాటు బాధ్యతలు నిర్వహించారు. టీఆర్ఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడిగా, స్టేట్ సెక్రటరీగా పని చేశారు. చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ విప్ నల్లాల ఓదెలు పేరు కూడా డీసీసీ అధ్యక్ష పదవికి వినిపిస్తుండగా..

(తరువాయి 7వ పేజీలో)

కేడర్ క్యాంపు సమావేశం

గర్మిళ్ల, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ క్యాడర్ క్యాంపు సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు హరప్పా, లక్ష్మణ్ హాజరై మాట్లాడారు. పార్టీ పటిష్ఠకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు.

అరుణోదయ విలీన సభను జయప్రదం చేయండి

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఫిబ్రవరి 5న అరుణోదయ సాంస్కృతి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీల విలీన సభను జయప్రదం చేయాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కోశాధికారి మంతెన మల్లన్న పేర్కొన్నారు. గురువారం మంచిర్యాలలోని మార్క్స్‌భవన్‌లో నిర్వహించిన సభ కరపత్రాలను విడుదల చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ముష్క జ్యోతి, నాయకులు కిష్టన్న, రాజశేఖర్, అరుణ, రాజన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం

బెల్లంపల్లి, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నామని డీసీహెచ్ఎస్ కోటేశ్వర్ అన్నారు. గురువారం వందపడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని పరిశీలించారు. రోగుల వార్డులను, ల్యాబ్‌లను పరిశీలించారు. వైద్యులు ఏ విధంగా వైద్యం అందిస్తున్నారని రోగులను అడిగి తెలుసుకున్నారు. మందుల నిల్వలను ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో వైద్యులు మూర్తి, హెడ్ నర్సు శీల, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ ఉన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కాలనీ వాసులు

మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట

- చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

మందమర్రి టౌన్, జనవరి 30(ఆంధ్రజ్యోతి) : మందమర్రి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు. మందమర్రిలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షాలు పని గట్టుకొని తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. గత పాలనలో ఏం చేశారో చెప్పాలన్నారు. వారి అవకాశవాద రాజకీయాలతో రాష్ట్రాన్ని కోల్కోలేని విధంగా దెబ్బతీశారన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, నాయకులు సొత్కు సుదర్శన్, బండి సదానందం, గుడ్ల రమేష్, జావిద్‌ఖాన్, ఎండి ఇస్సాక్, నామిని ముత్తయ్య, పల్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నివారణకు కృషి



ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్

గర్మిళ్ల, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో కుష్టు వ్యాధి నివారణకు కృషి చేయడం జరుగుతుందని డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్ పేర్కొన్నారు. గురువారం మంచిర్యాలలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కుష్టు వ్యాధి నివారణకు ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం అందరి చేత కుష్టు వ్యాధి నివారణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుష్టు వ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ సుధాకర్ నాయక్, డీపీఎంవో రాఘవయ్య, పోగ్రాం ఆఫీసర్ అనిత, ఉప వైద్యాధికారి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు, సీహెచ్‌వో నాందేవ్, పద్మ, ప్రశాంతి, స్వామి, వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

గర్మిళ్ల, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుం దని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. కాంగ్రెస్ పాలన 420 రోజులు పూర్తి చేసుకుంటున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి చేయనందుకు నిరసనగా గురువారం మంచిర్యాల పట్టణంలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వందరోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి 420రోజులైనా హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గాదె సత్యం, మాజీ కౌన్సిలర్లు నరేష్, తిరుపతి, చంద్ర శేఖర్ శంకర్, శ్రీనివాస్ ఉన్నారు.



గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు

రక్తదానం చేయడం అభినందనీయం



మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

- కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : అవసరం ఉన్నవారి సంక్షేమం కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని టీ కన్వెన్షన్ హాలులో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానం కంటి పరీక్షల శిబిరానికి డీసీపీ భాస్కర్, జిల్లా రవాణా శాఖ అధికారి సంతోష్‌కుమార్, ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రా రెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ భాస్కర్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్నిదానాల్లో కెల్లా రక్తదానం గొప్పదన్నారు. శిబిరంలో 53 మంది రక్తదానం చేశారని, రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందిస్తామన్నారు. కార్యక్రమం లో ఎంవీఐ రంజిత్, ఖాసీం, సూర్యతేజ, రెడ్‌క్రాస్ సొసైటి సభ్యులు మహేందర్ పాల్గొన్నారు.

త్యాగధనుల సేవలు చిరస్మరణీయం

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర పోరాటంలో త్యాగ ధనులు చేసిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురు వారం మహాత్మాగాంధీ వర్ధంతిని కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించారు. రెండు నిమిషాలు మౌనం పాటించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ముహూర్తాలకు వేళాయె
- ప్రారంభమైన మాఘమాసం
- నేటి నుంచి శుభ గడియలు

7

ఇక నుంచి నగర పాలన..

- నస్పూర్ మున్సిపాలిటీ కార్యాలయానికి నగర పాలన బ్యానర్
- కార్యాలయాన్ని సందర్శించిన అధికారులు



నస్పూర్ కార్యాలయానికి నగర పాలక సంస్థ అని కట్టిన బ్యానర్

నస్పూర్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్ మున్సిపాలిటీ గురువారం నుంచి నగరపాలక సంస్థ పరిధిలోకి వెళ్లింది. మున్సిపల్ కార్యాలయం బోర్డు కూడా మంచిర్యాల కార్పొరేషన్‌గా మారిపోయింది. మున్సిపల్ బోర్డు స్థానంలో అధికారులు నగరపాలక సంస్థ-మంచిర్యాల, వార్డు కార్యాలయం (నస్పూర్) బ్యానర్‌ను కట్టించారు. మంచిర్యాల కార్యాలయానికి చెందిన ఇంజనీర్ అధికారి మసూద్ అలీతో పాటు పలువురు నస్పూర్ కార్యాలయాన్ని సందర్శించారు. ఇప్పటివరకు ఉన్న రికార్డులను మంచిర్యాలకు తరలించే పనిలో ఇక్కడి సిబ్బంది నిమగ్నమయ్యారు. గురువారం నస్పూర్ కమిషనర్ చిట్యాల సతీష్, మంచిర్యాల మున్సిపల్ ఇంజనీర్ మసూద్ అలీ, ఏఈ మధు, ఇతర అధికారులు వివిధ అంశాలపై చర్చించి నట్లు తెలిసింది. ఇప్పటి వరకు ఉన్న రికార్డులను సాధ్యమైంతా తొందరగా అప్పగించాలని సూచించినట్లు సమాచారం. 2018 ఆగస్టు 2న నస్పూర్ మున్సిపాలిటీని 25 వార్డులతో ఏర్పా టైంది. ఆరేళ్ల అనంతరం మంచిర్యాల కార్పొరేషన్‌లో విలీనమైంది. ఇప్పటి నుంచి నగర పాలక సంస్థ కార్పొరేషన్ పరిధిలో పాలన సాగనుంది.

నస్పూర్‌కు ప్రత్యేకత..

నస్పూర్ ఇది వరకు సంస్థాన కేంద్రంగా విలసిల్లింది. మంచిర్యాల మండలంలో కోల్‌బెల్ట్ ఏరియా నాలుగు మేజర్‌గా గ్రామ పంచాయతీ లుగా ఉన్న నస్పూర్, తీగల్‌పహాడ్, సింగపూర్, తాళ్లపల్లిలను కలిపి నస్పూర్ కేంద్రంగా మండ లం ఏర్పాటైంది. అనంతరం 2018 ఆగస్టు 2 న స్పూర్ కేంద్రంగా నాలుగు గ్రామ పంచాయతీలను కలుపుతూ మున్సిపాలిటీ అయింది. మున్సి పాలిటీ ప్రత్యేకాధికారి శ్యామలాదేవి, కమిషనర్ కుమారస్వామి బాధ్యతలను నిర్వహించారు. 2020లో జనవరి 23న మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. మెజార్టీ కౌన్సిలర్ల సహకారంతో చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్ (బీఆర్ఎస్) తొలిచైర్మన్‌గా పని చేశారు. అనంతరం తొలి పాలకవర్గం పాలన చేట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో చైర్మన్‌పై అవిశ్వాసం ప్రవేశపెట్టడంతో సురిమిల్ల వేణు (కాంగ్రెస్) చైర్మన్‌గా ఎన్నికై మొన్నటి వరకు కొనసాగారు. నస్పూర్ మున్సిపాలిటీకి ఒకసారి ఎన్నికలు జరిగితే మధ్యలో అవిశ్వాసం కారణంగా రెండు పాలక వర్గాల పాలన ఇద్దరి చైర్మన్లతో నస్పూర్ మున్సిపల్ ప్రస్థానం ముగిసి కార్పొరేషన్‌లో విలీనమైంది.